

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శనివారం 17, మే 2025 పేజీలు - 8

## భవిత కేంద్రాలలో మెరుగైన సదుపాయాలు ఏర్పాటు చేయాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

చండూర్, మేజర్‌న్యూస్ : ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకై ఏర్పాటు చేయనున్న భవిత కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న భవిత కేంద్రం స్థలాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం తనిఖీల్లో భాగంగా ఆమె పరిశీలించారు. ప్రస్తుతం జడ్పిహెచ్ఎస్‌లో ఉన్న గదిలో భవిత కేంద్రం ఏర్పాటుకు నిర్ణయించగా, గది ముందు భాగంలో ఉన్న వరండాకు సైతం గ్రిల్స్ పెట్టించి గదిలా ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ర్యాంప్, టాయిలెట్స్, రైలింగ్, తాగునీరు వంటి కనీస వసతులు ఏర్పాటు చేయాలని, అంతేకాక వారికి తగ్గట్టుగా కృత్యాధార పద్ధతిలో బోధన ఉండేలా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చండూరు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతిరోజు రెండు, మూడు లారీలను ఏర్పాటు చేసి రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలును పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి సమస్యలు లేవని నిర్వాహకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రైతులు నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చండూర్ ఆర్డీవో శ్రీదేవి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఎంఈఓ, మండల స్థాయి ఆఫీకారులు తదితరులు ఉన్నారు.



## నల్గొండ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

### మున్సిపాలిటీలో నూతన జనరేటర్, జెసిబి, రోబోటిక్ జట్టింగ్ మిషన్లను ప్రారంభించిన మంత్రి

*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*





నల్గొండ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండ మున్సిపాలిటీలో 15వ ఫైనాన్స్, మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.106.10 లక్షలతో నూతనంగా కొనుగోలు చేసి ఏర్పాటు చేసిన జనరేటర్, జెసిబి, ల్యాడర్‌ను, అదేవిధంగా పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లినిక్‌కు సంబంధించి వెల్స్ ఫార్గో అందజేసిన రోబోటిక్ జట్టింగ్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో ప్రతి వార్డును అభివృద్ధి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, తాగునీటి సమస్య లేకుండా అన్ని అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. నల్గొండ మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సంబంధిత మున్సిపాలిటీ అధికారులను మంత్రి ఆదేశించారు. వార్డులలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపాలిటీ పబ్లిక్ హెల్త్ ఎస్ ఇ వెంకటేశ్వర్లు, ఈ ఈ మేడి రాములు, ఏఈ వగ్గే ప్రవీణ్ భార్గవ్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమద్, ఆలకుంట్ల మోహన్ బాబు, కేసాని వేణుగోపాల్ రెడ్డి, గడిగ శ్రీనివాస్, బొజ్జ శంకర్, శ్రీనివాస్, ఆమీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

### - అనుమానిత వ్యక్తుల సమాచారం సమీప పోలీస్ స్టేషన్‌కు అందించాలి

### - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



*నల్గొండ జిల్లా బ్యూరో*

నల్లగొండ వన్ టౌన్ పరిధిలో గల మాన్యంచెల్కలో శుక్రవారం తెల్లవారు జామున డిఎస్పీ, 8 మంది సీఐలు 24 ఎస్.ఐలు మొత్తం కలిపి 320 మంది పోలీస్ సిబ్బంది, ఒక ఎక్స్‌ప్లోసీవ్ డాగ్, నార్కోటిక్ డాగ్‌తో దాదాపు 500 ఇళ్లల్లో సోదాలు చేయగా, సరియైన పత్రాలు లేని 165 వాహనాలు, నాలుగు ఆటోలు, గంజా చాక్లెట్స్, రెండు హుక్కా పార్ట్, ఒక ఎయిర్ గన్ సీజ్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎక్కువగా జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన 150 అనుమానితులను గుర్తించడం జరిగిందని తెలిపారు. అలాగే నలుగురు రౌడీ షీటర్స్ అదుపులో తీసుకోగా వీరిలో ఒకరీ వద్ద నుండి ఎయిర్ గన్ స్వాధీనం చేసుకోవడం జరిగిందనీ అన్నారు. మొత్తం 30 మందిని గాంజా టెస్ట్ నిర్వహించగా 8 మంది సేవించినట్టు టెస్టులో రిపోర్ట్స్ రావడం జరిగిందని, వీరు ఎక్కడి నుంచి కొనుగోలు చేసి సేవించారనే దానిపైన విచారణ జరుపుతున్నామని అన్నారు. ముఖ్యంగా కమ్యూనిటి కాంటాక్టులో భాగంగా పట్టణంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కాలనీల్లో, ఇంటి ప్రదేశాల్లో అనుమానితంగా ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు. కొత్తగా ఇండ్లకు కిరాయిలకు వచ్చే వారి పూర్తి వివరాలు తెలుసుకున్నాకే అద్దెలకు ఇవ్వాలని


మిగతా 2లో





## స్వర్ణగిరిలో శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన సేవ

భువనగిరి, మేజర్‌న్యూస్ : స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మ వారికి అష్టోత్తర శతనామాలతో,విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.



సూర్య


# జాతీయ బీసీ సంక్షేమ సంఘం 18వ వార్డు ఇంచార్జిగా యుగంధర్‌చారి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం 18వ వార్డు ఇంచార్జిగా ఎం.యుగంధర్‌చారిని నియమిస్తూ ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాళ శ్రీనివాసరావు శుక్రవారం నియామకపత్రాన్ని అందచస్త్రశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 28 వార్డులలో ఇంచార్జిలను నియమిస్తున్న ఆయన తెలిపారు. బీసీలపై జరుగుతున్న అన్యాయాన్ని కింది స్థాయి నుండి నాయకత్వానికి వివరిస్తూ ప్రభుత్వపరంగా అందవలసిన పథకాలను సాధించే దిశగా ఉద్యమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మహిళా అధ్యక్షురాలు గూడెపు దీపా, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహాచారి, కాల్వ వెంకటేశ్వరరావు, కుక్కునూరి శ్రీనివాసరావు, శెట్టి శ్రీనివాస్,కర్నె కృష్ణ, కొట్టు శేఖర్, రుద్రోజు శ్రీనివాసచారి, అన్నదానం గోపి తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ అంగన్‌వాడి టీచర్ సీతమ్మ మృతి బాధాకరం



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : రిటైర్డ్ అంగన్‌వాడి టీచర్ గువ్వల సీతమ్మ మృతి బాధాకరమని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన గువ్వల సీతమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఆమె మృతదేహాన్ని నాగన్నగౌడ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్, ఐఎన్‌టియూసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య,పిట్టల నాగేశ్వరరావు, ఆంజనేయులు, పిట్టల నాగరాజు, హనుమంతు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసాయి దత్త ఆశ్రమ వార్షికోత్సవ వేడుకలు

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణ పరిధిలోని రైల్వే కాలనీ శ్రీ సాయిదత్త ఆశ్రమంలో శుక్రవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున శ్రీనాగసాయి, దత్తాత్రేయ విగ్రహాలకు పంచామృతా అభిషేకములు జరిపి ప్రత్యేక పూజలు చేశారు.పట్టణ పరిసర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి పల్లకిసేవలో పాల్గొన్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలను అందచేశారు. కార్యక్ర మంలో ఆలయ అధ్యక్షులు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకిరాముడు, విక్రమ్, వాసు, అంజిబాబు, పద్మ,సీత, శారద,కళ్యాణి,భవాని ,సుకన్య పాల్గొన్నారు.



# డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత




గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత అని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని డాక్టర్ వి.నరేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు అన్నారు. దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గునియా, ఫైలేరియా వ్యాధులు వస్తాయన్నారు. ప్రజలందరూ ఇంటి పరిసరాలలో మురికినీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. వారానికి ఒకసారి డ్రైడే పాటించాలన్నారు. ఇంటిలోని నీటి ఆవాసాలను వారానికి ఒకసారి క్లీన్ చేసి ఆరబెట్టాలన్నారు.ఈ విధంగా చేయడం దోమలు పెట్టిన గుడ్లు,లార్వాలు అంతరించి పోతాయన్నారు. ఇంటి పరిసరాలలో వాడిపడేసిన పాత సీసాలు, కొబ్బరి బోండాలు, పాత డ్రమ్ములు, పాత టైర్లు,ప్లాస్లిక్ వ్యర్థాలు లేకుండా చేసు కోవాలన్నారు.డ్రైనేజీలలో చెత్తాచెదారం లేకుండా నీరుసాఫీగా పారే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో త్రిపురం అంజన్‌రెడ్డి, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ,పిహెచ్ఎన్ శారద, సూపర్‌వైజర్ అంజయ్యగౌడ్, వెంకటరమణ, శ్రీనివాస్, ఉపేందర్ ,ఏఎన్ఎం సరస్వతీ, కవిత, అంజలి, విజయ, సైదమ్మ, బాలకృష్ణ, ఆశా కార్యకర్తలు ఉమా,సైదమ్మ, అంజమ్మ, ఉపేంద్ర, కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



అడ్డగూడూర్ మేజర్ న్యూస్ : అడ్డగూడూరు మండల పరిధిలోని పలువురు మృతి చెందిన కుటుంబాలను గురువారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పరామర్శించారు. జానకిపురం గ్రామంలో మాజీ సర్పంచ్ కొప్పుల మోహన్‌రెడ్డి భార్య సుజాత ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చౌళ్ల రామారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తోట నవీన్ తండ్రి తోట కిష్టయ్య మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, దర్శనాల అంజయ్య, చిప్పలపల్లి మహేంద్రనాథ్, మెట్టు భాస్కర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెదిరే బ్రదర్స్‌కి పితృవియోగం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన వెదిరే బ్రదర్స్‌కి పితృవియోగం జరిగింది. వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ఛైర్మెన్ మేఘారెడ్డి మరియు వెదిరే శ్రీనివాస్ రెడ్డి, వెదిరే విజేందర్ రెడ్డిల తండ్రి వెదిరే మధుసూదన్ రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రులో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న పలువురు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు వెదిరే బ్రదర్స్ ని ఫోన్ లో పరామర్శించారు. శనివారం ఉదయం 11 గంటలకు కొంపెల్లి గ్రామంలో అంతక్రియలు నిర్వహించనున్నారు.

# పాల్వాయి చెన్నారెడ్డిని పరామర్శించిన ప్రముఖులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి ఇటీవల మోకాలి శస్త్ర చికిత్స చేయించుకొని మునుగోడు పట్టణంలోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.గురువారం రాత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ లు చెన్నారెడ్డి నివాసానికి వెళ్ళి పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి,పూర్తిగా కోలుకునే వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.పరామర్శించిన వారిలో చండూరు మార్కెట్ కం డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్‌లు బూడిద లింగయ్య, మిరియాల వెంకటేశ్వర్లు, తాటికొండ సైదులు, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, మండల కాంగ్రెస్ నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్, జంగిలి నాగరాజు, బీసం విజయ్ కుమార్, మాజీ వార్డు మెంబర్ పందుల నరసింహ తదితరులు ఉన్నారు.

# నేర నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. నేరరహిత పట్టణంగా తీర్చి దిద్దడంతోపాటు ప్రజలకు శాంతిభద్రతలు కల్పించాలని గంజాయి తదితర మాదకద్రవాలను నిలువరించడం కోసం కృషీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో గంజాయిని ఆరికట్టడం కోసం మూడు దశల్లో కార్యాక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎక్కడైన గంజాయి సేవిస్తున్నట్లు, విక్రయించినట్లు, కానీ రవాణా చేస్తున్నట్లు కానీ తెలిస్తే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. తప్పుడు డాక్యుమెంట్లతో ఉన్నవారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా, నేర నియంత్రణకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శివరాం రెడ్డి, సీఐలు రాజశేఖర్ రెడ్డి, రాఘవరావు, ఆదిరెడ్డి, కొండల్ రెడ్డి, నాగరాజు, రాజశేఖర్, సీఐ మహాలక్ష్మయ్య, కరుణాకర్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



చిట్యాల, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా చిట్యాల మండలం 65వ నెంబర్ జాతీయ రహదారి పై ఉన్న పంజాబీ దాబా వద్ద కారు లారీని ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడు పోలీసుల తెలిపిన వివరాల హైదరాబాద్ నుండి పలనాడు జిల్లాలోని దాచేపల్లి మండలంకి తంగేడు గ్రామానికి వెళుతూ మార్గమధ్యలో చిట్యాల సమీపంలో ఉన్న పంజాబీ దాబా వద్దకు చేరారు. అదే సమయంలో ఎదురుగా ఉన్న లారీ డ్రైవర్ ఎటువంటి సిగ్నల్స్ లేకుండా నిర్లక్ష్యంగా నడుపుతూ దాబా నుండి రోడ్డుపైకి రావటంతో కారు వెనక నుండి ఢీకొట్టడంతో తోకల రవి (45) అనే వ్యక్తి మృతి చెందాడు. తన సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల పోలీసులు తెలియజేశారు.

# పిడుగుపాటుకు 13 గొర్రెలు మృతి



అడ్డగూడూర్ మేజర్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని రేపాక(డి) గ్రామంలో పిడుగుపాటుకు గురై 13 గొర్రెలు మృతి చెందాయి. ముక్కామల మహేష్ 7 గొర్రెలు, గొలుసుల నర్సయ్య 3 గొర్రెలు, గొలుసుల సీతారాము 2 గొర్రెలు, ముక్కామల మల్లయ్య 1 మొత్తం 13 గొర్రెలు పిడుగుపాటుకు మృతి చెందాయి. గురువారం రాత్రి వచ్చిన ఉరుములు, మెరుపులతో పిడుగుపాటుకు 13 గొర్రెలు మృతి చెందాయని గొర్రెల కాపరులు తెలిపారు. శుక్రవారం పశు వైద్యాధికారి అనిల్ కుమార్‌రెడ్డి, ఆర్ఐ రాజేష్ పిడుగుపాటుకు మృతి చెందిన గొర్రెలను పంచనామా చేసి పై అధికారులకు రిపోర్ట్ పంపామని తెలియజేశారు. ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందించాలని గొర్రెల కాపరులు కోరుతున్నారు.

### వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని ప్రియుడితో కలిసి

# భర్తను హతమార్చిన భార్య

### నిందితులు అరెస్టు రిమాండ్




వలిగొండ, మేజర్‌న్యూస్ : వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని ప్రియుడుతో కలిసి భర్తను హతమార్చింది భార్య ఈ ఘటన భువనగిరి మండలం సింగన్నగూడెం గ్రామానికి చెందిన బేరు సురేష్ ఈనెల 14వ తారీకున వలిగొండ మండలం సంగెం భీమ లింగం వద్ద మృతి చెందగా పోలీసులు తమదైన పైలిలో విచారణ చేపట్టి నిందితులిద్దరిని అరెస్టు చేశారు ఈ కేసుకు సంబంధించిన వివరాలను రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు ఎస్సై యుగంధర్ గౌడ్ విలేకరులకు వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం బేరు సురేష్ భార్య బేరు మంగ పల్లెర్ల స్వామితో వివాహేతర సంబంధం కొనసాగిస్తుంది వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని అతడిని అంతమొందించాలని అతడి భార్య మంగ, ఆమె ప్రియుడు స్వామి నిర్ణయించుకున్నారు. పోలీసుల విచారణలో వారు నేరాన్ని ఒప్పుకోవడంతో శుక్రవారం భువనగిరిలో అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కోసం కోర్టుకు తరలించడం జరిగింది.

# ఎస్.ఎన్.చారికి సన్మానం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఉత్తమ జర్నలిస్టుగా ఉగాది పురస్కారం అందుకున్న సీనియర్ పాత్రికేయులు ఎస్.ఎన్.చారిని శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనర్సింహారెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సూరోజు భాస్కరాచారి, చేతరాశి అంజయ్య, యూత్ అధ్యక్షుడు బీసు మత్స్యగిరి, సభ్యులు శివ, బండారి వెంకటరెడ్డి, నవీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ సిబ్బందికి వేతనాలు చెల్లింపులో కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం

### – ఆంబోతుల కిరణ్ కుమార్



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పురపాలక సంఘంలో పనిచేయుచున్న ఎన్ఎంఆర్ఎస్ ఔట్‌సోర్సింగ్ పారిశుధ్య కార్మికులు, నీటి సరఫరా కార్మికులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఇతర సిబ్బంది యొక్క మార్చి 2025 మాసమునకు సంబంధించిన వేతనాలు ఇప్పటివరకు కార్మికులకు చెల్లించకపోవడం వల్ల, కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆబోతుల కిరణ్ కుమార్ జిల్లా కలెక్టర్‌కి ఇట్టి విషయం తెలియజేసి వేతనాలు త్వరగా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు సానుకూలంగా స్పందించి సోమవారం లోపు వారి జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఇటి కార్యక్రమంలో కార్మికులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్ల పంపిణీ



మునగాల, మేజర్‌న్యూస్ : మండలపరిధిలోని కలకోవ గ్రామానికి చెంది మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండవ చంద్రయ్య, పుట్టినరోజు సందర్భంగా ముకుందాపురం గ్రామంలో ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు వికలాంగులకు అనాధలకు శుక్రవారం పండ్లు పంపిణీ చేయడంజరిగింది. ఈ సందర్భంగా మండవ చంద్రయ్య మాట్లాడుతూ నాపుట్టినరోజు సందర్భంగా ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, అంతేకాకుండా, ప్రతి ఒక్కరి పుట్టినరోజువేడుకలు వృద్ధాశ్రమంలో జరుపుకోవడం చాలా మంచి నిర్ణయమని, అనాధలకు వృద్ధులకు వికలాంగులకు, తమవంతుగా సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మందపల్లి రామారావు, మండవ లక్ష్మీనారాయణ, ఎర్రబెల్లి తదితరులు పాల్గొన్నారు.

# కరాటే మాస్టర్‌కు సన్మానం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లాల్లో జరిగిన ఆల్ స్టైల్స్ జనరల్ బాడీ ఎన్నికల్లో స్థానిక సీనియర్ కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైనందున స్టాండర్డ్ షిటూరియో ఇంటర్నేషనల్ కరాటే ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జెడ్పిహెచ్ఎస్‌లో సీనియర్ కరాటే విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కనుకురాజు, పురుగుల శ్రీను, చొల్లేటి నరేష్, బాసోజు విష్ణు చారి, చేతరాశి వెంకన్న,నిమ్మల నరేష్, పెండెం వెంకటేశ్వర్లు, రిటైర్డ్ తహశీల్దార్ మన్నె అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పై కారు బోల్తా

### – ఒకరు మృతి ముగ్గురికి గాయాలు





మునగాల, మేజర్‌న్యూస్ : విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై కారు బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతిచెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. 65వ నెంబర్ జాతీయ రహదారి పై సూర్యాపేట జిల్లా మునగాల మండలం బారాఖాత్ గూడెం, సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున సుమారు 2 గంటలకు హైదరాబాదు సనత్‌నగర్ నివాసి మహమ్మద్ అబ్దుల్ ఖలీక్ (25), అతని స్నేహితులు మహమ్మద్ కైసర్ అలీ, అబ్దుల్లా అంజాద్, టీఎస్ 10 ఈజీ 1262 నెంబర్ గల కార్‌ను తీసుకొని డ్రైవర్ మహమ్మద్ యాసీన్ ఖాన్ నడుపుచుండగా, హైదరాబాద్ నుండి విజయవాడకు మేకలు కొనుకరావడానికి వెళుతున్న మార్గ మధ్యలో మహమ్మద్ అబ్దుల్ ఖలీక్ కారు తీసుకొని తను నడుపుకుంటు వస్తుండగా ఉదయం సుమారు 6:30 గంటలకు బరాఖత్‌గూడెం గ్రామం ప్లై ఓవర్ మీదికి వచ్చేసరికి కార్‌ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపినందున కారు అదుపు తప్పి కుడి వైపు డివైడర్‌కు గుద్దుకొని రోడ్డు పై ఫల్టీ పడి, మహమ్మద్ అబ్దుల్ ఖలీక్ తలకు ఇతర చోట్ల బలమైన గాయాలు తగిలినవి. కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు 108 అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గ మధ్యలోకి వెళ్ళేసరికి చనిపోయినాడు. మృతుడు హౌస్ కీపర్‌గా ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. మృతునికి ఒక అక్క వున్నది. మృతుని సొంత బాబాయి మహమ్మద్ అబ్దుల్ హబీబ్ ఫిర్యాదు మేరకు, ఏఎస్ఐ డి.వెంకటరత్నం కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు.





# అవినీతికి పాల్పడుతున్న మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః అవినీతికి పాల్పడుతున్న మున్సిపల్ కమిషనర్ యూసూఫ్ ఖాన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, పట్టణ అధ్యక్షులు బంటు గిరి, కొంగరి వెంకటరమణలు శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ప్రజా సమస్యలను మున్సిపల్ కమిషనర్ విస్మరిస్తున్నారని ప్రజలకు అందబాటులో ఉండటం లేదన్నారు. శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ వంటి ప్రతి విభాగంలో మున్సిపల్ కమిషనర్ విపరీతమైన లంచాలకు మరిగి పట్టణాభివృద్ధిని భ్రష్టు పట్టిస్తున్నాడని, ఏదైనా సమస్యను ప్రజలు మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించుకుందామంటే అందుబాటులో ఉండరని, పట్టణంలో అక్రమ క ట్టడాలు, షెటర్స్ వందల సంఖ్యలో అనుమతులు కడుతున్నారన్నారు. ప్రతి దానికి ఒక రేటు తీసుకుంటూ పట్టణ ప్రజలను మున్సిపల్ కమిషనర్‌ను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గత 4 నెలలుగా మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదన్నారు. మున్సిపల్ కమిషనర్ అనుకూలమైన వారికి మాత్రమే వెంటనే మంజూరు చేస్తున్నారని అన్నారు. సకాలంలో చెత్తబండు రావడం లేదని వారు ఆరోపించారు. కార్యక్రమంలో మూల రాజిరెడ్డి, బంటు యాదగిరి, అభి,సోములు, నాగరాజు, నక్క రవి, నల్ల రమేష్, అశోక్, నక్క శ్రీను పాల్గొన్నారు.

# ఐఐహెచ్‌టి కోర్సులో విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి

## చేనేత జౌళి శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో డిహెచ్‌టిటి కోర్సులో విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని చేనేత జోలి శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మ కోరారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో చేనేత సహకార సంఘం భవనంలో జిల్లా చేనేత జోలి శాఖ ఆధ్వర్యంలో ఐఐహెచ్‌టి కోర్సుల కోసం ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా డిప్లమో ఇన్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ టెక్నాలజీలో మూడు సంవత్సరాల కోర్సు నిర్వహిస్తున్నారని తెలిపారు. పదవ తరగతి చదివిన విద్యార్థులతో పాటు జనరల్ విద్యార్థులు 15 నుంచి 23 సంవత్సరాల, ఎస్సీ ఎస్టీ విద్యార్థులు 15 నుండి 25 సంవత్సరాల విద్యార్థులు అర్హులని ఆమె తెలిపారు. ఈకోర్స్ మొత్తం మూడు సంవత్సరాల ఉంటుందని ఇందులో ప్రభుత్వం విద్యార్థుల స్టైఫండ్ ఇస్తుందని ఆమె తెలిపారు .ఇందులో పైచాన్ కార్డు కలిగిన కుటుంబాలకు ప్రతినెల విద్యార్థికి 5000 చొప్పున ఇస్తుందని వృత్తికి సంబంధం లేని విద్యార్థుల కోసం నెలకు 2500 ప్రభుత్వం నెల అందిస్తుందని ఆమె తెలిపారు. కోర్స్ అనంతరం విద్యార్థులకు 100 శాతం ప్లేస్మెంట్ సౌకర్యాన్ని కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె కోరారు. ఈ కోర్సు కేవలం 60 మంది విద్యార్థుల కోసమే దరఖాస్తు ఆహ్వానిస్తుందని జూన్ నెలాఖరి వరకు విద్యార్థులు దరఖాస్తుల స్థానిక ఏడి కార్యాలయంలో గాని లేక పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. మండలంలోని కనుముక్కల లోని హ్యాండ్లూమ్ పార్కులో ప్రభుత్వం కోర్స్ నిర్వహించే విధంగా సన్నాహాలు చేస్తుందని తెలిపారు.అందులో భాగంగా ఇప్పటికే చెట్ల తొలగింపు బిల్డింగ్ల మరమ్మతులు చేపట్టిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత జోలి శాఖ ఏడి శ్రీనివాస్, ఏడిఏ బాలమోహన్, డివో రాజేశ్వర్ రెడ్డి, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, జిల్లా చేనేత జన సమాఖ్య అధ్యక్షులు కర్నాటి పురుషోత్తం, కార్మిక సంఘం ఉపాధ్యక్షులు భారత భూషణ్, ప్రధాన కార్యదర్శి బొమ్మ హరిశంకర్, కోశాధికారి రుద్ర సూర్యప్రకాష్ సహాయ కార్యదర్శి బిట్ల గణేష్, డైరెక్టర్లు గుర్రం హేమలత, గుండు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే పూర్తి చేసి పేదలకు పంచాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో అసం పూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే పూర్తి చేసి పేదలకు పంచాలని సీపీఎం పార్టీ చిట్యాల మండలం సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గుండ్రాంపల్లిలో సీపీఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుండ్రాంపల్లి గ్రామంలో గత ప్రభుత్వం 2018 సంవత్సరంలో 286.24 లక్షల విలువతో 56 ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని, నిధులు మంజూరు అయినప్పటికీ నేటికీ పేదలకు ఇళ్లను పంచకపోవడం శోషనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటి కాలం గడుస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై దృష్టి పెట్టడం లేదని, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రి గారికి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కలిసి మాట్లాడి వెంటనే పేదలకు ఇండ్లు పంచాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేసి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పంచాలని డిమాండ్ చేశారు. గ్రామంలో జాతీయ రహదారి రోడ్డు ప్రక్కన ఇరువైపులా మురికి కాలువలు సరిగ్గా లేకపోవడం మూలంగా వర్షాలు వచ్చినప్పుడు మురుగునీరు చేరి దోమల కారణంగా ప్రజలు వివిధ రోగాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, సీనియర్ నాయకులు జోగు లక్ష్మయ్య, రెడపాక మల్లయ్య, కూరాకుల అంజయ్య, పిన్నింటి నారాయణరెడ్డి, రత్నం యాదయ్య, మంచాల వెంకటేశ్, జెట్ట లింగస్వామి, సర్గాల మల్లేష్, యాదగిరి, బుస్సు లింగస్వామి, బుస్సు సత్యనారాయణ, మైదీన్, అన్నెబోయిన కృష్ణ,బడే హరికృష్ణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ భద్రత విషయంలో అమెరికా జోక్యం తగదు

## శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం




చిట్యాల, మేజర్‌న్యూస్ : దేశ అంతరంగిక భద్రత విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జోక్యం చేసుకోవడం సరైనది కాదని సిపిఐ జిల్లా కార్యదర్శి, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అన్నారు. చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో శుక్రవారం సిపిఐ పార్టీ మండల మహాసభకు ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెర్రరిజం పేరుతో భారతదేశాన్ని ఇబ్బందుల పాలు చేసే చర్యలను దేశం యావత్తు ముక్త కంఠంతో ఖండించాలని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల అన్నిటిని ప్రైవేటుపరం చేస్తుందని అన్నారు. కార్మిక చట్టాలను మారుస్తూ ప్రజా హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా జులై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో సాగునీరు అందించే బ్రాహ్మణ వెల్లంల, పిలాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువలను పూర్తి చేయాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుసంధానంగా ఉన్న బస్వాపురం ప్రాజెక్టును పూర్తి చేసి చిట్యాల ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, సిపిఐ నాయకులు జిల్లా సత్యం, బుడగ సైదులు, ఎస్.కె.షరీఫ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొంపెల్లి శ్రీవాణి ఆకస్మిక మృతి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ ఐద్వా మాజీ అధ్యక్షురాలు, ప్రైవేటు ఉపాధ్యాయురాలు కొంపెల్లి శ్రీవేణి (48)అకాల మరణం పట్ల మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. చిట్యాలకు చెందిన శ్రీవేణి రెండు రోజుల క్రితం అనారోగ్యం కారణంగా హైదరాబాద్ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం నాడు మృతి చెందడం విచారకరమని అన్నారు. ఆమె మరణం ఐద్వా సంఘానికి తీరని లోటని అన్నారు.ఆమె అంత్యక్రియలు శనివారం నాడు చిట్యాలలో జరుగుతాయని తెలిపారు. శ్రీవేణికి ఇద్దరు కుమారులు, భర్త ఉన్నారు.ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# క్రికెట్ పై అవగాహన

## – అమీన్ బాబా



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి గవర్నమెంట్ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించబడుతున్న ఫ్రీ క్రికెట్ సమ్మర్ క్యాంప్ నందు ఉమ్మడి నల్గొండ జిల్లా సెక్రటరీ ఆమీన్ బాబా ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సమ్మర్ క్రికెట్ క్యాంపులో పాల్గొంటున్నటువంటి 150 మంది క్రీడాకారులకు క్రికెట్ క్రీడ పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ క్యాంపులో బాగా రాణించినటువంటి క్రీడాకారులను ఎంపిక చేసుకుని జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో అవకాశం కల్పిస్తానని తెలియజేశారు. అదేవిధంగా ఈ క్యాంపు క్రికెట్ ఆట సామాగ్రిని భువనగిరి క్రికెట్ కోచ్‌లకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్, కౌన్సిలర్ గంగాభవాని, డిస్టిక్ ఇంచార్జ్ రావుల సతీష్, ఆబోతుల కేతన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్యాలకు అనుకూలంగా ఉండేలా

# ఇంజనీరింగ్ ఫీజు పెంపు ప్రతిపాదనలు విరమించుకోవాలి

## బిఆర్ఎస్‌వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్



భువనగిరి, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్‌వి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కాలేజీల ఫీజుల పెంచేందుకు టిఏఎఫ్ఆర్సీ పతి పాదనాలు సిద్ధం చేస్తుందని తెలిపారు. వాటిని తిరస్కరించాలని కోరారు. బి కేటగిరి సీట్లును కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయాలని కోరారు డొనేషన్ల పేర్లతో లక్షలు రూపాయలు వసూలు చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతున్న కాలేజీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. ఇప్పటికే ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు అధిక ఫీజులను వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నాయని పేర్కొన్నారు. ఫీజులను పెంచుతూ పేద మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రులపై భారం మోపుతున్నారని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ విద్యను పూర్తిగా వ్యాపారమయం మార్చయని తెలిపారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య అందకుండా పోతున్నాదని ఆందోళన వ్యక్తం చేశాడు. యాజమాన్యాలకు అనుకూలంగా ఉండేలా ఫీజులను పెంచొద్దని సూచించారు. విద్య వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై ఫీజు భారం మోపకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

# రోడ్డుపై వృధాగా పారుతున్న గోదావరి జలాలు

## పట్టించుకోని అధికారుల పై చర్యలు తీసుకోవాలి : సిపిఎం



వలిగొండ, మేజర్‌న్యూస్ : విధుల పట్ల అలసత్వంగా వ్యవహరిస్తూ గోదావరి జలాల పైపు పగిలి 15 రోజులుగా నీరు వృధాగా రోడ్డు పై పారుతున్న పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకొని వెంటనే పైప్ లైన్ లీకేజ్‌ని అరికట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహాలు డిమాండ్ చేశారు. గత 15 రోజులుగా గోదావరి జలాలకు సంబంధించిన పైపులైను పగిలి పాత ఎంఆర్ఓ కార్యాలయానికి వెళ్లే రోడ్డు మార్గంలో (గోద బిక్షపతి ఇంటి వద్ద) వృధాగా రోడ్డుపై పారుతున్న గోదావరి జిల్లాల పైప్ లైన్ లీకేజీని పరిశీలించి నిరసన వ్యక్తం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ 15 రోజులుగా నీరు వృధాగా రోడ్డుపై పారుతున్న అధికారులు పట్టించుకోకపోవడం విధుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శమని వెంటనే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 37 గ్రామపం చాయతీలు ఉన్న మండలంలోని కృష్ణా గోదావరి జలాలకు చెందిన మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో లేని పరిస్థితులు ఏర్పడ్డాయని వారు ఎక్కడ ఉంటారో అర్థం కావడం లేదన్నారు ఇప్ప టికైనా మండల కేంద్రంలో అందు బాటులో ఉండాలని లేని పక్షంలో ఆందోళన నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడతా యని హెచ్చరించారు పై స్థాయి జిల్లా అధికారులు చూసి చూడనట్టు ఉదాసీనంగా వ్యవహరించకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య, స్థానిక కాలనీవాసులు, మునుకుంట్ల ధనుంజయ్య, కీర్తి రమేష్, మాజీ వార్డు సభ్యులు బత్తిని శేఖర్, కొండూరు పాండు, పోలేపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవన భృతి కాపాడాలి



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని పెంచికల్‌దిన్నె చెరువుకు సంబంధించిన భూమిని ఆక్రమించిన దానిని సర్వే జరిపి ప్రకృతి సంపదను కాపాడి పేద మత్స్యకారుల జీవనభృతి కాపాడాలని,చెరువు చుట్టూ భూములు గల రైతులు చెరువును పూడ్చి సుమారు 70 ఎకరాల ఆక్రమించి కబ్జా చేయడం పట్ల సూర్యాపేట జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం సొసైటీ సభ్యులు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా పలువురు మత్స్యకారులు మాట్లాడుతూ పేద మత్స్యకారులైన మేము సొంతంగా అప్పు చేసి పిల్లలను పోసి మత్స్య సంపద ను పెంచుతు న్నామని,చుట్టు పక్కల గ్రామాలకు చెందిన,సొంత గ్రామానికి చెందిన కొందరు దొంగతనంగా చేపలను దొంగలించుటయే కాక కాపలాదారులను, సభ్యులను బెదిరింపులకు పాల్పడుతున్నారని ఇట్టి విషయాలలో సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందచేసినట్లు వారు తెలిపారు. వినతిపత్రం అందచేసిన వారిలో ఇంజమూరి వెంకటయ్య, సిరికొండ మట్టయ్య, యమగాని లచ్చయ్య, సిరికొండ నాగయ్య, యడవెల్లి వెంకటకృష్ణ, సిద్ధపంగ సోమయ్య, వల్లపుదాసు వేణు, యమగాని రాంబాబు, నరేష్, వెంకట రమణ, సురేష్, యడవల్లి చంద్రయ్య, జానయ్య, సైదులు, వలదాసు రాంబాబు, కుక్కడపు హుస్సేన్,ఒగ్గు సాగర్ పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు తాము అండగా ఉంటాం

## - పరామర్శించి ఆర్థిక సాయం చేసిన ప్రముఖులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : అధైర్య పడవద్దు తాము అండగా ఉంటామని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్‌లు భరోసా ఇచ్చారు. మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెంనకు చెందిన యంపల్ల నరేష్ (30) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వారు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం రాత్రి నరేష్ నివాసానికి వెళ్ళి ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించినారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా తమ వంతుగా ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి రూ.20,000లు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ రూ.20,000ల చొప్పున మొత్తం 40,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచన మేరకు మృతి చెందిన నరేష్ భార్యకు డిసిసిబి బ్యాంకులో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. చిన్నారుల చదువు విషయంలో మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, తాజా మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, ఓబిసి కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, తాజా మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు, తాటికొండ సైదులు, మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫిక్ మండల కాంగ్రెస్ నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్, జంగిలి నాగరాజు, బీసం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి

## ప్రిన్సిపాల్ చంద్రబాబు



నాగారం మేజర్ న్యూస్ ః విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని బడి బాటలో భాగంగా పసునూరు స్వయం సహాయక గ్రూప్ సభ్యులతో పసునూర్ గ్రామంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంను ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ మోడల్ స్కూల్ గత విద్యా సంవత్సరం ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ముందంజలో ఉన్నారని తెలిపారు. అదేవిధంగా బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్‌కి పంపుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి మోడల్ స్కూల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు నాణ్యమైన ఉచిత విద్య పౌష్టికాహారమైన మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫామ్, విశాలమైన ఆటస్థలం ఉందని మోడల్ స్కూల్లో విద్యార్థులను చేర్పించండని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ సూర్యకాంతం, సంపత్, ఉపాధ్యాయులు వేముల బాలరాజు, సోమ సుందర్, నాగరాజు, అశోక్, మహేష్, స్వయం సహాయక గ్రూప్ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మానసిక శారీరక ఎదుగుదలకు క్రీడలు ముఖ్యం

## యువజన రాష్ట్ర అధ్యక్షుడు సలీమ్ పాషా





వలిగొండ, మేజర్‌న్యూస్ : విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదలకు క్రీడలు చాలా ముఖ్యమైనవని యువ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సలీమ్ పాష తెలిపారు. శుక్రవారం ఉదయం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి కాలం క్రీడల శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ "వేసవికాలంలో సెలవుల్లో విద్యార్థులు తమ సమయాన్ని సెల్ ఫోన్లతో, టీవీలతో గడపకుండా క్రీడా మైదానంలో గడపాలి.క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం లభిస్తుంది. తోటి విద్యార్థులతో స్నేహ సంబంధాలు ఏర్పడతాయి. మరియు వారిలో పోరాట పటిమ, పాజిటివ్ దృక్పథం ఏర్పడుతుంది. దీంతో మానసిక ఒత్తిడి దరిచేరదు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరమై, క్రమ శిక్షణ కలిగిన మంచి పౌరులుగా తయారవుతారు. హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవి కాల క్రీడల శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం. 100 మందికి పైగా విద్యార్థులు క్యాంప్‌కి హాజరవడం శుభపరిణామం. విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించి రాబోయే రోజుల్లో పెద్ద క్రీడాకారులుగా విజయం సాధించాలి. ప్రతి ఒక్కరూ శిక్షణ కాలం పూర్తయ్యేంత వరకు పాల్గొని వేసవి కాల శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయాలి" అని కోరారు. ఈ సందర్భంగా సలీమ్ పాష తన వం తుగా శుక్రవారం విద్యార్థులకు గుడ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనం తరం హైస్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ తరపున సలీమ్ పాషకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు పోలేపాక బిక్షపతి, నాగేల్లి వలి, ఉపాధ్యక్షులు మైసోళ్ల శ్రీకాంత్, సభ్యులు దయ్యాల వెంకట్, దంతూరి వెంకటేశం, వ్యాయామ ఉపాధ్యా యులు గంధమల్ల స్వామి రాజ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు మల్లేశం, సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ పోలేపాక సాయి కుమార్, పంచాయితీ కార్యదర్శి జోగు సైదులు, పట్టణానికి చెందిన పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఉత్తమ వాసవి జిల్లాగా వి 104 ఏ జిల్లా ఎంపిక

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను వాసవి జిల్లాలోని వి 104 ఏ జిల్లా ఉత్తమ జిల్లాగా ఎంపికైనట్లు వాసవిక్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదునెలలుగా వాసవిక్లబ్ నిర్ధేశించిన సేవా కార్యక్రమాలు గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో విశేష సేవలందించినందుకు ఉత్తమ జిల్లాగా ఎంపికైనట్లు ఇటీవల వైజాగ్‌లో జరిగిన ఐజిబి సమావేశంలో వెల్లడించారు. వాసవిక్లబ్ 32 జిల్లాల్లో అత్యధికంగా కేసిజిఎఫ్,ఐపిసి సభ్యత్వాల నమోదు,నూతన క్లబ్‌ల ఏర్పాటు, వాసవి , వనితాక్లబ్‌ల సభ్యత్వ సేకరణ తదితర అన్ని రంగాలలో అగ్రగామిగా సేవలందించినందుకు ఉత్తమ జిల్లాగా ఎంపిక చేశారు.ఉత్తమ జిల్లాగా ఎంపిక కావడం పట్ల అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ, గవర్నర్ రాచకొండ విజయలక్ష్మితో పాటు క్యాబినెట్ టీంను అభినందించారు.స్థానిక వాసవివ నిత క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే డెంగ్యూ నిర్మూలన సాధ్యం



మునగాల, మేజర్‌న్యూస్ : ప్రజల భాగస్వామ్యంతో సంపూర్ణ పారిశుద్ధ్య చర్యలు పాటిస్తూ ప్రతి శుక్రవారం ఆరోగ్య సిబ్బంది నిర్వహించే డ్రైడేకు సహకరించడం ద్వారా డెంగ్యూ మహమ్మారి నిర్మూలించవచ్చునని మునగాల మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్, ఆధ్వర్యంలో రేపాల గ్రామంలోని పీహెచ్‌సీ కార్యాలయాం ఆవరణతో పాటు గ్రామ సచివాలయంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు, వైరస్ వ్యాప్తి నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలను వైద్య అధికారి వివరించారు. దోమల కాటు వల్ల వచ్చే వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం డెంగ్యూ మహమ్మారిని తరిమికొట్టాలని, దోమలపై దండయాత్ర చేద్దాం అంటూ ర్యాలీ చేస్తూ వైద్యారోగ్య సిబ్బంది నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశాలు, గ్రామ ప్రజలు, పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

### ఇంద్రియాల గ్రామంలో

## వాలీబాల్, కబడ్డీ, షటిల్ ఉచిత శిక్షణ శిబిరం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్విరాన్‌మెంటల్ అండ్ పబ్లిక్ స్కూల్స్ తెలుగు అసోసియేషన్, డాక్టర్ రమేష్ శీలా, శాంతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు చందా సుధాకర్ రెడ్డి రిటైర్ ఐఆర్ఎస్ ఆఫీసర్ సౌజన్యంతో ఉచిత వాలీబాల్, కబడ్డీ, షటిల్ ఉచిత శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం శిక్షణ శిబిరాన్ని మాజీ సర్పంచ్ బండి క్రిష్ణ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గురునాధం, మాజీ ఎంపీటీసీ మొగిలి పాక యాదగిరి, చింతల రామకృష్ణ, గరిశే జంగయ్య, కోచ్ యూసుఫ్, అనురాగ కుమారు, హరి, ఉడుతల వాసుదేవ, శెట్టి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తడకమళ్ల క్రాస్‌రోడ్డు కూడలి రౌండ్ వెడల్పు వెంటనే తగ్గించాలి

మిర్యాలగూడ టౌన్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని నల్లగొండ చౌరస్తా తడకమళ్ల క్రాస్‌రోడ్డు వద్ద జంక్షన్ మీద నిర్మించిన కూడలి రౌండ్ వెడల్పుగా ఉన్నందున వచ్చిపోయే వాహనదారులకు ఇరుకుగా ఉండి దూరంగా నుండి వచ్చే వాహనాలకు బాగా కపపడకపోవడం చేత ఎన్నో ప్రమాదాలకు కారణం అవుతుంద ని బీసీ



సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్‌గౌడ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు కూడలి వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టినారు. కావున వెంటనే తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలోబహుజన రాజ్యాధికారమే మారోజు వీరన్న ఆశయం

### కొత్తగట్టు మల్లన్న



తిరుమలగిరి మేజర్ న్యూస్ ః తెలంగాణలో బహుజనుల రాజ్యాధికారమే మారోజు వీరన్న ఆశయం అని సామాజిక తెలంగాణ మహాసభ కన్వీనర్ కొత్తగట్టు మల్లన్న అన్నారు. కుట వర్గ జమిలి పోరాట సిద్ధాంతకర్త మారోజు వీరన్న 26వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని పూలే అంబేద్కర్ చౌరస్తాలో మారోజు వీరన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలోకి కీలకపాత్ర పోషించడంతో పాటు తెలంగాణ రావాలని కావాలని పోరు సల్పిన బహుజన కెరటం వందలాది కుల సంఘాలకు దారి చూపిన దార్శనికుడు మారోజు వీరన్న అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మలిదశ ఉద్యమానికి ఆరోజు మారోజు ఊపిరందించారు. అణగారిన కులాలు, జాతులు, తెగలను ఐక్యం చేయడానికి దళిత బహుజన మహాసభ స్థాపించారు. ఐక్య రాజకీయ ఉద్యమాల నిర్వహణ కోసం మహాజన ఫ్రంట్‌ను రూపొందించిన మహనీయుడు అని ఆయన పేర్కొన్నారు. మనుషులు ఈ భూమిపై పుట్టడం సులభమే కాని వీరన్నలా చావడం బహుషా అదృష్టమే అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య, బిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా నాయకులు డాక్టర్ ప్రవీణ్ కందుకూరి, బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు వంగరి బ్రహ్మం, ఎమ్మార్పీస్ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను, విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు సోమయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేక అవసరాలు గల పిల్లల భవిష్యత్తు..

## భవిత కేంద్రాల్లోనే తీర్చిదిద్దబడుతాయి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

కనగల్,మేజర్‌న్యూస్ః ప్రత్యేక అవసరాలు గల పిల్లల భవిష్యత్తు భవిత కేంద్రాల్లోనే తీర్చిదిద్దబడుతాయని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన కనగల్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన భవిత సెంటర్‌ను ఆమే సందర్శించి అకస్మీక తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు,వారికి అవసరమైన కిట్లును, ఫ్రెండ్లీ టాయిలేట్స్,అదనపు గదుల నిర్మాణం, ర్యాంపు, రైలింగ్, త్రాగునీరుతోపాటు, కృత్యాధార బోధన చేపట్టాలన్నారు. భవిత సెంటరు నిర్వహకురాలు (ఐఈఆర్‌పీ) సూజతను కలెక్టర్ అభినందించారు.భవిత సెంటరుకు అన్ని వసతులతో కూడిన భవన నిర్మాణం చేపడుతామన్నారు.కార్యక్రమంలో ఆర్డీవో అశోక్‌రెడ్డి, తహసీల్దారు పద్మ,డీఈవో బిక్షపతి, ఎంపీడీవో జయరాం,ఎంఈవో పద్మ, ఎంపీవో సుమలత, ఏఈ షఫీయోద్దీన్, ఆర్ఐ సునిత, ఏఆర్ఐ మర్రి యాదగిరి, పంచాయితీ కార్యదర్శి వీరబాబు తదితరులు పాల్గోన్నారు.

***ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలి ః కలెక్టర్***

ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం మండలంలోని రాంచ ంద్రాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమే ఆకస్మీకంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ కొనుగోళ్ళను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. ప్రతి రోజు 3లారీలను ఏర్పాటు చేసేందుకు తమవంతు కృషి చేయాలని నిర్వహకులకు ఆదేశించారు. నాణ్యమైన తరుగులేని ధాన్యంను కేంద్రాలకు తరలించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్ధతు ధరను పొందాలని సూచించారు. రైతులకు నిర్వహకులకు సహకరించాలన్నారు.కేంద్రాల వద్ద పారదర్శకతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డీవో అశోక్‌రెడ్డి, జిల్లా పౌరసఫరాల మేనేజర్ హరీష్, డిఎస్‌వో వెంకటేశ్వర్లు, ఐకేపి నిర్వహకులు,రైతులు తదితరులు పాల్గోన్నారు.

### నిత్యవసర ధరలను అదుపు చేయడంలో

## కేంద్ర ప్రభుత్వం విఫలం




మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః నిత్యవసర ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నియోజకవర్గ భారత జాతీయ మహిళా సమాఖ్య మహాసభను సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారన్నారు. నేటికి భారతదేశంలో మహిళల మీద అఘాయిత్యాలు జరుగుతున్న కూడా కేంద్ర ప్రభుత్వం చోద్యం చేస్తుందని, అరికట్టాలని ఆలోచన చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్ర మంలో మహిళా సమాఖ్య నాయకురాళ్లు ఎర్రబోతు పద్మ,షమీం,శాంతి,సిపిఐ మండల కార్యదర్శులు ఎం.డి సయ్యద్, ధీరావత్ లింగనాయక్, జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్‌కుమార్, ఎర్ర ప్రమీల, పోలేపల్లి మమత, లింగంపల్లి సైదమ్మ,కోటమ్మ,మచ్చ శైలజ,సైదమ్మ, రజియా,సుశీల,సీత,పద్మ పాల్గొన్నారు.

## రహదారి ఆక్రమించి నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని ఆపాలి



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని కలల్వాడ సిమెంట్ రహదారిని ఆక్రమించి మారం శ్రీనివాస్ అనే వ్యక్తి గదులు నిర్మిస్తున్నాడని వీటిని అడ్డుకోవాలని కోరుతూ స్థానికులు మున్సిపల్ కమిషనర్ యూసఫ్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా స్థానికుడైన జైని శ్రీరామ్మోహన్‌రావు మాట్లాడుతూ ఏళ్ల తరబడి వినియోగించిన సిమెంట్ రహదారిని ఆక్రమించి నిర్మాణం చేపడుతుండగా స్థానికంగా నడిచి వెళ్లే వారికి, వాహనాల వారికి ఇబ్బంది కలుగుతుందన్నారు. గతంలో ఫిర్యాదు చేయడంలో కొంతకాలం నిర్మాణం ఆపేశారని, మళ్లీ తిరిగి నిర్మాణం చేపడుతున్నారని అన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు జోక్యం చేసుకుని నిర్మాణం నిలిపివేయాలని కోరారు. దీని విషయంలో తాము జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో గుండా ర మేష్, వెంకటమ్మ, మదన్,దుర్గయ్య,రాంబాబు,లక్ష్మీ,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, పుష్పలత,కస్తూరమ్మ పాల్గొన్నారు.

## నిజాయితీ నిరూపించుకోవాలి

యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు.

# రేషన్ కార్డుల ప్రక్రియలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం

## మున్సిపల్ కార్యాలయం చుట్టూ రేషన్ కార్డు దరఖాస్తుదారుల ప్రదర్శనలు

### నిర్లక్ష్యపు సమాధానంతో దాటవేత

### పట్టించుకోని మున్సిపల్ అధికారులు

### కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లు దరఖాస్తు దారుల పరిస్థితి




తిరుమలగిరి మేజర్ న్యూస్ : కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లు తిరుమలగిరి మున్సిపల్ ప్రజల పరిస్థితి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల ప్రక్రియ జరగాలని ప్రజా పాలన నిర్వహించి కొత్త రేషన్ కార్డుల కొరకు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించింది. కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ వెంటనే జరిగి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేయాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఉన్నప్పటికి తిరుమలగిరి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారు. అధికారులు లబ్ధిదారుల దరఖాస్తులను సరిగా పరిశీలించకపోవడంతో అర్హత ఉన్న వారికి కార్డులు మంజూరు అవ్వక ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యాన్ని కోల్పోతున్నారు. నిర్లక్ష్యం కారణంగా రేషన్ కార్డులు జారీ చేయడంలో ఆలస్యం జరుగుతుంది. ఇది మున్సిపాలిటీ ప్రజలకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. కొత్తగా రేషన్ కార్డు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగి అలిసిపోతున్నామని స్థానిక ప్రజలు వాపోయారు. ఈ అధికారుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యం పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది దరఖాస్తులను పరిశీలించిన తర్వాత రేషన్ కార్డులను జారీ చేయడంలో అధికారుఉలు ఆలసత్వం చేస్తున్నారని అన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియలో ఎదురయ్యే సమస్యల గురించి ప్రజలు ఫిర్యాదు చేసినప్పటికి అధికారులు వాటిని పట్టించుకోవడం లేదని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మున్సిపాలిటీలో రేషన్ కార్డుల ప్రక్రియ త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.

# వైభవంగా దాతర్‌పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు, బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగ అర్చకులు నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అనంతరం అన్నదాన వితరణ చేశారు. లడ్డు ప్రసాద దాత కె. భాస్కర్ ఈ వేడుకలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణంలో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం చేయగా, కార్య నిర్వాహకులు ప్రసాదం అందజేసారు. ఈ కార్యక్రమంలో బత్తిని ముత్యాలు, బత్తిని కృష్ణ, భైరగాని పాండు, బత్తిని బాలరాజ్, మేడబోయిన శేఖర్, మొగుళ్ళ మనోహర్, వెంకట్ రెడ్డి, మొగుళ్ల నరేందర్ రెడ్డి, బైరగాని ఆంజనేయులు, నవీన్, దాతర్ పల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా మైనార్టీ విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు

## – ప్రిన్సిపాల్ గంధ్ర శ్రీకాంత్



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భువనగిరిలోని మైనారిటీ గురుకుల పాఠశాల అండ్ కళాశాల ఐదో తరగతి నుండి 9వ తరగతి వరకు మరియు ఫస్ట్ ఇయర్ నుండి సెకండ్ ఇయర్ వరకు ముస్లిం మైనారిటీ విద్యార్థుల నుండి స్పాట్ అడ్మిషన్లు జరుగుచున్నవి, వివరాల కొరకు భువనగిరి ఎల్లమ్మ టెంపుల్ ఎదురుగా ఉన్న కేబీఆర్ కాలేజీలో మైనార్టీ గురుకుల పాఠశాలలో సంప్రదించాలని, మైనార్టీ గురుకుల పాఠశాల అండ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.ఎల్.సి గంధ్ర శ్రీకాంత్ వివరాలకు సెల్, 7331170858 సంప్రదించగలరు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గంధ్ర శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గల కొన్ని సంవత్సరాలుగా భువనగిరి పట్టణ మనకు సమీపంలోని మైనార్టీ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థులకు ఉత్తమ ఉపాధ్యాయులచే విద్యాబోధన అందిస్తూ, జిల్లాలోనే ప్రైవేట్ పాఠశాలలకు,కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాధించామని తెలిపారు. మైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం పరుచుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

# చింతపల్లి సాయి సన్నిధిలో 27 నుంచి 18వ వార్షికోత్సవాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి శ్రీ సాయి దేవాలయంలో ఈనెల 27 నుంచి 29 వరకు జరిగే 18వ (అష్టాదశమ). వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనుంజయ గుప్తా కోరారు. మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. వార్షికోత్సవాలతో పాటు, పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ముక్కమల పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శ్రీధర్ స్వామీజీ ఆశీస్సులతో, చండీ ఉపాసకులు కొడకండ్ల శ్రీరామ చరణ్ శర్మ వారి ఆధ్వర్యంలో, బ్రహ్మశ్రీ శానకొండ శివ కిరణ్ శర్మ నిర్వహణతో శాస్త్రోకంగా పూజలు నిర్వహించబడతాయని వారు తెలిపారు. ఆలయ కోశాధికారి ఊరే కృష్ణయ్య, గోశాల ఇన్‌చార్జీ కుంభం పుల్లారెడ్డి తడకమళ్ళ శ్రీనివాస్, యాదగిరి, ఆలయ పూజారులు, భక్తులు తదితరులు ఉన్నారు.

# మమ్మద్ కాజాను పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ జానీ తమ్ముడు మహమ్మద్ కాజా అత్యవసర చికిత్స నిమిత్తం గత 15 రోజుల నుండి నాగోల్ సుప్రజ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కాజా ను పరామర్శించి అనంతరం హాస్పిటల్ ఎండి విజయ్ గౌడ్ ను కాజా ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదా లావణ్య శంకర్ గౌడ్ గోదా రాహుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొని, పాడే మోసిన గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకులు సదా ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా శుక్రవారం వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోసి తుది వీడ్కోలు పలికిన డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో గడ్డమీది రవీందర్ గౌడ్, పాపట్ల నరహరి, శ్రీధర్ గౌడ్, ఆవుల సాయి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

